సర్వం శివమయం

- అలంపూర్ ఆలయాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పూజలు
- శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- మార్మోగిన శివనామస్మరణ
- ఉపవాస దీక్షలతో ప్రత్యే పూజలు


భక్తులకుఅల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే విజయుడు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు

పామాపురంలోఎమ్మెల్యేమ ధుసూదన్‌రెడ్డి దంపతుల పూజలు

జోగుళాంబ ఆలయంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

బాలబ్రహ్మేశ్వర స్వామిఆ లయంలో పూజలు చేస్తున్న భక్తులు


సంకాపురంఆ లయంలో పూజలు చేస్తున్న భక్తులు

పామాపురంలో శివుడి విగ్రహం వద్ద సెల్ఫీ తీసుకుంటున్న బాలికలు

మూలమల్ల శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కలశాభిషేకంలో పాల్గొన్న జోగుళాంబ గద్వాలకలె క్టర్ సంతోష్‌ద ంపతులు

గద్వాలటౌన్, మార్చి 8 : ప్రతి ఊరూ...వాడా...శైవక్షేత్రమైంది..ప్రతి గొంతూ శివనామం జపించింది.. హర హర మహదేవా శంభో శంకరా అంటూ శైవక్షేత్రాలు మార్మోగాయి.. జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లోని శైవ క్షేత్రాలన్నీ భక్తజన సంద్రమయ్యాయి.. మహాశివరాత్రి పర్వదినాన పరమేశ్వరుడిని దర్శించుకొని పులకించిపోయారు..

మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రతి ఆలయం శివనామస్మరణతో మార్మోగడంతో సర్వం శివమయమైంది. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలుగుపేట శివాలయం, రాజవీధిలోని మార్కండేయ స్వామి ఆలయం, గంజిపేటలోని వేంకటేశ్వరస్వామి, నల్లకుంటలోని శివాలయం, రెండో రైల్వేగేట్ వద్ద నందీశ్వరాలయం, జూరాల రోడ్డుకు సమీపాన అడివేశ్వరస్వామి ఆలయాలతోపాటు వివిధ శైవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

సహస్ర లింగ దర్శనం..

జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలోని పీస్ పార్కులో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా మహాశివుడికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు సహస్ర లింగ దర్శనం కల్పించారు.

కృష్ణమ్మకు హారతి..

శ్రీపూర్ణ కృష్ణవేణి నదీహారతి సమితి ఆధ్వర్యంలో నది మధ్యలో కొలువుదీరిన పరమశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణమ్మకు నదీహారతిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణమ్మకు వాయనం సమర్పించి పూజలు చేశారు.

ముక్కంటీశుడికి ప్రత్యేక పూజలు

అయిజ, మార్చి 8: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఊరూరా శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారు జాము నుంచే శివాలయాల్లో పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, పుష్పాలంకరణ చేశారు. పట్టణంలోని భ్రమరాంబిక, గుంత రామలింగేశ్వరాలయం, మిట్ట లింగేశ్వరాలయం, నీలకంఠేశ్వరాలయం, బోయపేటలోని ఈశ్వరాలయం, ఒల్లూరు పేటలోని శివాలయం, టీచర్స్ కాలనీలోని శివాంజనేయస్వామి, వీరబ్రహ్మేంద్ర శివ రామాలయంతోపాటు తిక్కవీరేశ్వర స్వామి, స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామి, పర్ధిపురంలోని శివాలయం, తుప్రత్రాలలోని శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ముక్కంటీశుడికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి ఆది దంపతుల కల్యాణం జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉత్తనూరులోని భీమలింగేశ్వరాలయం, ధన్వంతరి వేంకటేశ్వరస్వామి, పులికల్‌లోని రామలింగేశ్వర ఆలయం, సింధనూరులోని శివ రామాంజనేయస్వామి, ఉప్పల రామలింగేశ్వర ఆలయాల్లో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం జరిపించేందుకు వేద పండితులు ముహూర్తాన్ని నిర్ణయించారు. పులికల్‌లో శివపార్వతుల ఉత్సవమూర్తులను భాజాభజంత్రీలు, భజన బృందాలు, చిన్నారుల కోలాటాల ప్రదర్శన, భక్తుల శివనామస్మరణ నడుమ ఊరేగించారు. ఆలయ కమిటీలు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టాయి.

మానవపాడు మండలంలో..

మానవపాడు, మార్చి 8: మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలకేంద్రంతోపాటు కలుకుంట్ల దత్తాత్రేయ ఆలయం, అమరవాయి, పల్లెపాడు, జల్లాపురం, చెన్నిపాడు, కొర్విపాడు, మద్దూరు, బోరవెల్లి, నారాయణపురంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

రాజోళి మండలంలో..

రాజోళి, మార్చి 8: మండల కేంద్రంలోని అడివేశ్వర స్వామి, తుమ్మలపల్లి కాశీవిశ్వేశ్వర ఆలయాల్లో పార్వతీపరమేశ్వర కల్యాణం కనులపండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున భజనలు, శివనామస్మరణ చేస్తూ ఉపవాసాలతో ప్రదక్షిణలు చేశారు. లక్ష్మీవైకుంఠ నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో వెలిసిన మరకత శివాలయంలో 5108 శివలింగాలకు అభిషేకాలు చేస్తూ, లక్షదీపోత్సవాన్ని నిర్వహించారు. జైశ్రీరామ్ సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు చేశారు.

అమరవాయిలోశి వపార్వతులకల్యాణానికి హాజరైన ప్రజలు

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, మార్చి 8: మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి శివాలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు చేశారు. దీంతో శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

శివాలయాల్లో పూజలు

అయిజ రూరల్, మార్చి 8: ఆయాగ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకాపురం శివారులో వెలిసిన భవానీచంద్రశేఖరస్వామికి భక్తులు కాయకర్పూరాలు సమర్పించి పూజలు చేశారు. ఉపవాస దీక్షను చేస్తూ పూజల్లో పాల్గొన్నారు.

బీచుపల్లిలో శివరాత్రి వేడుకలు

ఇటిక్యాల, మార్చి 8: బీచుపల్లి క్షేత్రానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే క్షేత్రానికి వచ్చిన భక్తులు పుష్కరఘాట్ చెంత శివాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. భక్తులకు ఆలయ కమిటీవారు అన్ని ఏర్పాట్లను చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. అనంతరం ఉపవాస దీక్ష చేస్తూ శివ నామస్మరణతో జాగరణ చేశారు.

కమనీయం.. ఆది దంపతుల కల్యాణం

అయిజ, మార్చి 8: మండలంలోని సింధనూరు శివరామాంజనేయస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భ్రామరి సమేత మల్లికార్జునుడి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన యువ పారిశ్రామిక వేత్త మూలగుండం శివరామ కృష్ణ స్వామి దంపతులు ఉత్సవమూర్తులకు తోడుకూర్చోగా వేద పండితులు కల్యాణ తంతు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు మల్లికార్జునుడి రథోత్సవం

మండలంలోని సింధనూరులో శివరామాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం భ్రామరితో కలిసి మల్లికార్జునుడు రథోత్సవంపై విహరించనున్నాడు. రథోత్సవానికి తెలంగాణ, కర్ణాటక, ఏపీ రాష్ట్రాలకు చెందిన భక్తులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

అలరించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అలంపూర్, మార్చి 8: శివరాత్రి పర్వదినాన భక్తులు జాగారం చేసేందుకు వీలుగా చిన్నారులు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జోగుళాంబ ఆలయం సమీపంలోని పుష్కరఘాట్ వద్ద మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకునే దిశగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ భగవన్నామస్మరణతో గడిపారు. కళాకారులు నిర్వహించిన ఉచిత నాటక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

జోగుళాంబ సేవా సమితి ఆధ్వర్యంలో..

బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల ముందుభాగంలో నాగకన్యలబావి వద్ద జోగుళాంబ సేవాసమితి ఆధ్వర్యంలో జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ప్రతిమలకు సమితి సభ్యులు, భక్తులు పక్కనే ఉన్న బావి నుంచి తీసిన జలాలతో అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు వెంకన్నబాబు, శ్రీనివాసులు, ఆనంద్‌శర్మ, సంజీవనాయుడు పాల్గొన్నారు. వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులు గుగ్గిళ్లు, కేసరి ప్రసాదాలు పంపిణీ చేశారు.క్యూలైన్‌లలో భక్తులకు ఉచిత మజ్జిగ పాకెట్లు, తాగనీరు దేవస్థానంవారు ఏర్పాటు చేశారు. గడాలే చింతోజీరాపు కుటుంబ సభ్యులు ఆలయ వద్ద భక్తులకు ఉచిత ఫలాలు(కలెంగడి) పంచి పెట్టారు. పుష్కరఘాట్ అలంపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవీ నిత్యాన్న సత్రం, ఆర్యవైశ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ.2లక్షలు ఖర్చు చేసి భక్తులకు ఉచిత అల్పాహారం పంపిణీ చేశారు.

రామలింగేశ్వరస్వామిఆ లయంలో ప్రత్యేక పూజలు

ఆలయంలో నిరంతర అభిషేకాలు

మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి ఆలయంలో అభిషేకాలు, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనలు నిరంతరాయంగా కొనసాగాయి. బాలబ్రహ్మేశ్వరాయంలో అర్చకులు రుద్రహోమం నిర్వహించారు. లింగోద్భావ కాలంలో బాలబ్రహ్మేశ్వర ఆలయంలో రాత్రి 12గంటల తర్వాత నిరంతరాయంగా అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు లఘుదర్శనం కల్పించారు. గద్వాల ఆర్టీసీ డిపోవారు అలంపూర్‌కు రెగ్యూలర్ సర్వీసులతోపాటు మరో ఆరు ప్రత్యేక ఉచిత సర్వీసులు ఏర్పాటు చేశారు. క్యాతూరు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. జిల్లా ఫైర్‌స్టేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సేవల కోసం ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉంచారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, మార్చి 8 : మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ఆలయాలు శుక్రవారం శివ నామస్మరణతో మార్మోగాయి. మండల కేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వ హించారు.

కనుల పండువగా గిరిజా కల్యాణం

గోపాల్‌పేట, మార్చి 8 : గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లోని శివాలయాల్లో శుక్రవారం శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. బుద్ధారం గండి రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త తూము హరిచరణ్‌రెడ్డి (బిజినేపల్లి జెడ్పీటీసీ) గిరిజా కల్యాణం నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం 11 గంటలకు గణపతి హోమం, మధ్యాహ్నం 2గంటలకు గిరిజా కల్యాణం, రాత్రి 12 గంటలకు అభిషేకం నిర్వహించారు.

గట్టు మండలంలో..

గట్టు, మార్చి 8 : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గట్టులో వీరభద్రస్వామి ఆలయం, బస్టాండు ఆవరణలోని శివాలయాలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని పూజలు చేశారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, మార్చి 8 : మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ప్రజలు శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని శివాలయం, మల్లెందొడ్డిలోని శివాలయం, బిజ్వారంలోని శివాలయంలో, అమరవాయి శివాలయం, పాల్వాయిలోని అడవి శివాంజనేయస్వామి, కుర్తిరావుల చెర్వులో సీతారామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రా రెడ్డి ఏర్పాట్లు చేశారు. అమరవాయిలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, మార్చి 8 : మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. కోటిలింగేశ్వర ఆలయంలో స్వామివారి సర్వ దర్శనానికి తెల్లవారు జామునుంచే క్యూ లైన్‌లో నిలిచి ఉన్నారు. పామాపురం రామేశ్వరాలయంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత దంపతులు అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పామాపురంలోని ఊక చెట్టువాగులో ఏర్పాటు చేసిన శివుడి విగ్రహం వద్ద భక్తులు సందడి చేశారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, మార్చి 8 :మండలకేంద్రంతోపాటు కేతేపల్లి, అన్నారం, రేమద్దుల, బుసిరెడ్డిపల్లి, తెల్లరాళ్లపల్లిలోని ఆలయాలను భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివనామస్మరణ మధ్య స్వామివారికి అభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలను చేశారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, మార్చి 8 : మండలకేంద్రంలోని ఆంజనేయ, శివాలయంలో ఎంపీపీ పద్మావతి వెంకట్‌నారాయణ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ రజిత్ కుమార్ కుటుంబ సభ్యులు పంచామృతాభిషేకాలు, అష్టోత్తర నామాలతో విశిష్ట పూజలు చేశారు. శివస్వాములు ఆలయ ప్రధాన అర్చకులు గోపిస్వామితో ఇరుముడి కట్టించుకొని శ్రీశైలానికి తరలివెళ్లారు. భక్తులకు ఎంపీపీ దంపతులు అన్నదానం చేశారు.

అమరచింత మండలంలో..

అమరచింత, మార్చి 8: మండల కేంద్రంలోని శివాలయం, చంద్రఘడ్ రామలింగేశ్వరస్వామి ఆలయం, నందిమల్ల శివాలయం, సింగంపేట అడవి ఆంజనేయస్వామి ఆలయంతోపాటు, ఈర్లదిన్నె, చింతరెడ్డిపల్లిలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రికి ఆయా ఆలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, మార్చి 8 : మండలంలోని కొండపల్లి, రేపల్లి, కొత్తపల్లి, బీరెల్లి, శెట్టి ఆత్మకూరు గ్రామాల్లో భక్తులు శివరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. నదీఅగ్రహారంలో మహాశివరాత్రి సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు గంగాధర్ గౌడ్ దంపతులు శివుడి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, మార్చి 8 : మహాశివరాత్రి పర్వదినాన్ని మండలం వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భక్తులు స్వామివారిని పెద్ద ఎత్తున దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు చెరువులోని పరమేశ్వరస్వామి ఆలయంలో ప్రాతఃకాలం నుంచే భక్తుల సందడి నెలకొంది. బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం, హనుమాన్‌నగర్ స్ఫటిక లింగేశ్వరస్వామి భక్తులతో కిక్కిరిసింది.

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, మార్చి 8 : మండలంలోని వెంకటాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, మండలకేంద్రంలోని శివాలయం, నందిన్నెలోని మల్లికార్జున ఆలయంలో శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. మండలకేంద్రంలో శివపార్వతులకు కల్యాణం జరిపించి భక్తులకు అన్నదానం చేశారు.

సింధనూరులో ఆది దంపతుల కల్యాణంజ రిపిస్తున్నప ండితులు

భ్రమరాంబిక,గుం తరామలింగేశ్వరస్వామిద ర్శనానికిపో టెత్తిన భక్తులు

బాలబ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

నదీఅగ్రహారంలోపూ జలు చేస్తున్న భక్తులు

బంగారు గొలుసు చోరీ

గోపాల్‌పేట, మార్చి 8 : నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన మండలంలోని చాకల్‌పల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన యశోదమ్మ శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్తుండగా, గోపాల్‌పేట నుంచి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి కేశంపేటకు ఎలా వెళ్లాలంటూ మాటల్లో పెట్టి మెడలో ఉన్న ఐదు తులాల బంగారు గొలుసును అపహరించి అక్కడి నుంచి పారిపోయారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని సీఐ నాగభూషణరావు పరిశీలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఆటో బైక్ ఢీ: యువకుడి మృతి

ఉండవెల్లి, మార్చి 8: ఆటో బైక్‌ను ఢీకొనడంతో యువకుడు మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ కథనం ప్రకారం.. అలంపూర్ మండలం భీమవరం గ్రామానికి చెందిన మహ్మద్ సమీర్, ఉండవెల్లి మండలం కలుగోట్లకు చెందిన చిరంజీవి, మానవపాడు మండలం చెన్నిపాడుకు చెందిన సాయికుమార్ స్నేహితులు. అలంపూర్ చౌరస్తా వైష్ణవి జూనియర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. గురువారం కాలేజీ ఫేర్వేల్ పార్టీ నిర్వహిస్తుండగా.. ముగ్గురు స్నేహితులు చెన్నిపాడు నుంచి అలంపూర్ చౌరస్తాకు బైక్‌పై బయలుదేరారు. చౌరస్తా సమీపంలో శాంతినగర్ వైపు వెళ్తున్న ఆటో అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ముగ్గురికి తీవ్రగాయలు కావడంతో కర్నూలు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మహ్మద్ సమీర్ (19) మృతి చెందాడు. మృతుడి తండ్రి మహ్మద్ ఖాదర్ బాషా ఫిర్యాదు మేరకు మానవపాడుకు చెందిన శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

గద్వాల అర్బన్, మార్చి 8 : ఎదురుగా వస్తున్న రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లా కేంద్రం సమీపంలో చోటు చేసుకున్నది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ కథనం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున మెళ్లచెర్వు గ్రామానికి చెందిన రవి(23) గ్రామ సమీపంలో ఉన్న రైలు పట్టాల వద్దకు చేరుకొని కాచిగూడ నుంచి డోన్ వైపు వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

దేవుడినైనా సృష్టించే శక్తి మహిళకేఉ ంది

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు వాసంతి

వనపర్తి, మార్చి 8 : సృష్టికి మూలకర్త స్త్రీ అని, దేవుడైనా సృష్టించే శక్తి మహిళలకు మాత్రమే ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సింగిరెడ్డి వాసంతి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై పలు విభాగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న మహిళా మణులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టిలో ఎక్కడైతే మహిళ గౌరవించబడుతుందో అక్కడ అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. ఈ సృష్టిలో ఆమె పుట్టుక ఓ అద్భుతమైందని, ఆకలేస్తే అన్నపూర్ణగా..ఆరాచకం చేసే ఆదిశక్తిగా మారుతుందని, కష్టమొస్తే కన్నతల్లిగా మారుతుందని, ఓపికలో నేల తల్లి మించి భారం మోస్తుందన్నారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు ఎం.పద్మమ్మ. డి.భాగ్యమ్మ. విశాంత్ర ఉపాధ్యాయురాలు సింగమ్మ, భారతమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఎన్.నాగమ్మ, నందిమల్ల శారద, కౌన్సిలర్లు ఆలేఖ్యను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సాయి లీల, కవిత, జయశ్రీ, బీఆర్ఎస్ నాయకులు అశోక్, గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, జోహెబ్, రాము, శ్రీను, సత్యం పాల్గొన్నారు.

మహిళా ప్రోత్సాహకాలతో ఆర్థిక పురోగతి

పెద్దమందడి, మార్చి 8 : మహిళా ప్రోత్సాహకాలతో దేశ ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సైదయ్య అన్నారు. మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సఖి సెంటర్ నిర్వాహకులు కవిత, రాధ, కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇన్‌చార్జ్ గౌతమి, కళాశాల సిబ్బంది షహనాజ్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలనుస న్మానిస్తున్నసిం గిరెడ్డి వాసంతి

వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన

కేటీదొడ్డి, మార్చి 8 : మండలంలోని చింతలకుంట గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహం, బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అంకురార్పణ, హోమం, మహా పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో వాల్మీకి విగ్రహం, బొడ్రాయిని గ్రామంలో ఊరేగించారు. జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, గట్టు తిమ్మప్ప దర్శించుకున్నారు. కార్యక్రమంలో వాల్మీకి మండల అధ్యక్షుడు టీచర్ గోవింద్ పాల్గొన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

వీపనగండ్ల, మార్చి 8 : పొట్ట కూటీ కోసం పాములు పడుతూ జీవనోపాధి పొందుతున్న వ్యక్తి శివరాత్రి రోజున పాము కాటుకు గురై మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. స్థానికులు, కుటుంబ సభ్యుల మేరకు.. మండల కేంద్రానికి చెందిన ఎరుకలి దొబ్బలయ్య(55) చిన్నంబావి మండలంలోని వెలగొండ గ్రామంలో ఓ ఇంట్లో ఉన్న నాగు పామును పట్టుకున్నాడు. అనంతరం వాటి కోరలు తీస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో స్పృహ తప్పిపోయాడు. అంబులెన్స్ సాయంతో వనపర్తి ఏరియా దవాఖానకు తరలిస్తుండడంతో మార్గమధ్యలోనే మృతి చెందాడు. ఉమ్మడి వీపనగండ్ల మండలంలో ఎక్కడా పాములు కనిపించినా పిలిస్తే పోయ్యేవాడు. పాములు పట్టిన తర్వాత కొన్ని రోజుల పాటు గ్రామాల ప్రధాన కూడళ్లలో పాముతో ఆట ఆడిస్తూ వచ్చిన డబ్బులతో కుటుంబ పోషణ చేసుకునేవాడు. అనంతరం పాములను అడవిలో వదిలేవాడు. మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.